**Regional Language - Telugu**

## ఏవిధంగా దరఖాస్తు చేయాలి (ఆన్‌లైన్ దరఖాస్తు విధానం) - తెలుగు

**దశలు-వారీగా-ప్రక్రియ:**

1. **ఆధార్‌తో మొబైల్ నంబర్ లింక్ చేయబడింది**:
   రిజిస్ట్రేషన్ సమయంలో OTPతో ధృవీకరణ కోసం మీ తాజా మొబైల్ నంబర్ మీ ఆధార్‌తో లింక్ చేయబడిందని నిర్ధారించుకోండి.
2. **ఆధార్‌లో తాజా ఫోటోగ్రాఫ్**
   ఇ-ఆధార్ లేదా ఆఫ్‌లైన్ ఆధార్ XML డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందు మీ ఆధార్‌లోని ఫోటోని మీ తాజా ఫోటోగ్రాఫ్‌తో అప్‌డేట్ చేయండి. అభ్యర్థి దరఖాస్తు ఆమోదించే సమయంలో రిజిస్ట్రార్ యూజర్ దీనిని ధృవీకరిస్తారు.
3. **ఆఫ్‌లైన్ ఆధార్ XML ఫైల్ డౌన్‌లోడ్ చేసుకోండి**
   https://myaadhaar.uidai.gov.in/offline-ekycకి వెళ్లి, మీ ఆఫ్‌లైన్ ఆధార్ XML జనరేట్ చేసి, మీకు నచ్చిన "షేర్ కోడ్" సెట్ చేయండి.
4. **ఒక కొత్త యూజర్‌ని క్రియేట్ చేయండి**
   https://uidai.nseitexams.com/UIDAI/LoginAction_input.actionకి వెళ్లి, మీ ఆఫ్‌లైన్ ఆధార్ XML ఫైల్ అప్‌లోడ్ చేసి, షేర్ కోడ్ నమోదు మరియు మొబైల్ (ఆధార్‌లో ఉండేది) నంబర్ నమోదు చేసి, రిజిస్ట్రేషన్ పూర్తి చేయండి.
5. **OTP ధృవీకరణ మరియు సమ్మతి**
   ఆధార్ మరియు మొబైల్ ధృవీకరణ విజయవంతమైన తర్వాత, మీ మొబైల్ నంబర్‌కి OTP వస్తుంది. పరీక్షా ప్రయోజనాల కోసం మీ ఆధార్ డేటా ఉపయోగించడం కోసం సమ్మతి అందించడానికి OTP నమోదు చేయండి.
6. **రిజిస్ట్రేషన్ క్రెడెన్షియల్స్ స్వీకరించండి**
   రిజిస్ట్రేషన్ ID మరియు డిఫాల్ట్ పాస్‌వర్డ్ మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్‌కి పంపబడతాయి. మొదటిసారి లాగిన్ చేసినప్పుడు పాస్‌వర్డ్ మార్చండి మరియు భవిష్యత్తు ఉపయోగం కోసం మీ క్రెడెన్షియల్ భద్రపరచుకోండి.

7. **అప్లికేషన్ ఫారమ్ నింపండి మరియు సమర్పించండి**
    - మీ రిజిస్ట్రేషన్ ID మరియు కొత్త పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వండి
    - ముందస్తుగా-నింపిన ఆధార్ వివరాలు ధృవీకరించండి
    - వీటిని నమోదు చేయండి: విద్యార్హత వివరాలు, పరీక్షా స్థాయి, పరీక్షా భాష, ఎన్‌రోల్మెంట్ ఏజెన్సీ కోడ్, రిజిస్ట్రార్ కోడ్, ప్రాధాన్య పరీక్షా కేంద్రం వివరాలు మరియు LMS వివరాలు
    - వీటిని అప్‌లోడ్ చేయండి: విద్యార్హత మరియు LMS డాక్యుమెంట్లు
    - వీటిని నింపండి: ప్రశ్నావళి సెక్షన్
    - సంబంధిత రిజిస్ట్రార్ ద్వారా ఆమోదం కోసం దరఖాస్తు సమర్పించండి.
8. **రిజిస్ట్రారర్ ఆమోదం కాలవ్యవధి**
    - 30 రోజులు లోపల అప్లికేషన్ తప్పనిసరిగా ఆమోదించాలి. లేకపోతే, అది ఆటోమేటిక్‌గా-తిరస్కరించబడుతుంది.
    - ఒకే రిజిస్ట్రార్ ద్వారా మూడుసార్లు అభ్యర్థి అప్లికేషన్ తిరస్కరించబడితే, అటుపై అదే రిజిస్ట్రార్‌ను మళ్లీ ఎంచుకోవడానికి ఆ అభ్యర్థికి అనుమతి ఉండదు.
9. **పేమెంట్ పూర్తి చేయండి**
    ఆమోదం పొందిన తర్వాత, "పేమెంట్" ట్యాబ్ ద్వారా, 30 రోజులు లోపల అభ్యర్థి చెల్లింపు పూర్తి చేయాలి. ఈవిధంగా చేయడంలో విఫలమైతే, ఆటోమేటిక్‌గా-తిరస్కరించబడుతుంది.

    **పేమెంట్ పద్ధతులు:**
    - ఆన్‌లైన్: UPI, క్రెడిట్/డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్
    - ఇప్పటికే చెల్లింపు చేశారు: రిజిస్ట్రారర్/EA ద్వారా ఆఫ్‌లైన్‌లో చెల్లింపు చేసిన అభ్యర్థుల కోసం

11. **చెల్లింపు రశీదు డౌన్‌లోడ్ చేసుకోండి**
చెల్లింపు విజయవంతం అయిన తర్వాత, చెల్లింపు రసీదును డౌన్‌లోడ్ చేసి, సేవ్ చేసుకోండి.

12. **నమూనా పరీక్ష మరియు స్లాట్ బుకింగ్**
    - టెస్ట్ ఇంటర్‌ఫేస్‌తో పరిచయం కోసం నమూనా పరీక్ష (మాక్ ఎగ్జామ్) ప్రయత్నించండి
    - సీట్ బుకింగ్ పేజీని యాక్సెస్ చేసి, మీ టెస్ట్ సెంటర్ మరియు ఎగ్జామ్ స్లాట్ ఎంచుకోండి.

13. **ఎగ్జామ్ స్లాట్ చెల్లుబాటు**
చెల్లింపు విజయవంతంగా పూర్తయిన తేదీ నుండి 180 రోజులు లోపు పరీక్షను షెడ్యూల్ చేసుకోవాలి. అలా చేయడంలో విఫలమైతే, ఆటోమేటిక్‌గా-తిరస్కరించబడుతుంది మరియు ఫీజు జప్తు చేయబడుతుంది.

14. **ఆటోమేటిక్-తిరస్కరణ తర్వాత**
ఆటోమేటిక్-తిరస్కరణ జరిగితే, కొత్తగా అప్లికేషన్ సమర్పించడం ద్వారా అభ్యర్థి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి, ఆమోదం పొందాలి మరియు కొత్తగా చెల్లింపు చేయాలి.

15. **అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవడం**
విజయవంతంగా స్లాట్ బుకింగ్ చేసిన తర్వాత, మీ అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోండి. అందులో ఈ వివరాలు ఉంటాయి:
    - టెస్ట్ సెంటర్ వేదిక వివరాలు
    - పరీక్షా తేదీ మరియు సమయం
    - ఇతర ముఖ్యమైన సూచనలు

16. **మీకు నచ్చిన ప్రదేశంలో స్లాట్ అందుబాటులో లేకపోతే, క్రింది పాయింటర్‌ను పరిగణించండి:**
    - చెల్లింపు విజయవంతమైన తర్వాత, 7 రోజులు వేచి ఉండండి
    - అప్పటికీ, స్లాట్‌లు అందుబాటులో లేకపోతే, ఈ చిరునామాకి ఇమెయిల్ చేయండి: uidai_admin@nseit.com

- సమస్య పరిష్కారం కాకపోతే, UIDAI HQ - ట్రైనింగ్, టెస్టింగ్ అండ్ సర్టిఫికేట్ డివిజన్కి నివేదించండి

17. ఒక అభ్యర్థి పరీక్షలో విఫలమైతే లేదా పరీక్షకు గైర్హాజరైతే మరియు వారి ఆథరైజేషన్ కాలవ్యవధి ముగిసిపోతే, కొత్తగా దరఖాస్తు ఫారమ్ సమర్పించడం ద్వారా, వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి.

**గమనిక:** ఆథరైజేషన్ కాలవ్యవధి అనేది రిజిస్ట్రార్ ఆమోదం తేదీ నుండి 30 రోజులు వరకు ఉంటుంది.

18. రిజిస్ట్రార్ ఆమోదం పొందిన రోజు నుండి 30 రోజులు లోపు అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాలి. అలా చేయడంలో విఫలమైతే లేదా పరీక్షకు గైర్హాజరైతే, కొత్త దరఖాస్తు సమర్పించాలి.

19. **ఫెయిల్ అయిన మరియు గైర్హాజరైన అభ్యర్థులు మళ్లీ ప్రయత్నించడానికి నిబంధనలు**
   - సగం-ఫీజుతో 3 పునఃప్రయత్నాలు అనుమతించబడుతాయి
   - 3 ప్రయత్నాల తర్వాత, మళ్లీ పూర్తి ఫీజు వసూలు చేయబడుతుంది
   - ప్రతి కొత్త సర్టిఫికేషన్ ప్రయత్నం కోసం ఇదే చక్రీయం పునరావృతమవుతుంది

19. **రీఫండ్ లేదు విధానం**

చెల్లించిన ఫీజు రీఫండ్ చేయబడదు. చెల్లింపు విఫలమైతే, ఇక్కడ సంప్రదించండి: uidai_admin@nseit.com

20. **ఫీజు వ్యాలిడిటీ**

సర్టిఫికేషన్ ఫీజు అనేది చెల్లించిన తేదీ నుండి 180 రోజులు వరకు చెల్లుబాటు అవుతుంది.

21. **పరీక్ష రోజున అవసరమైన డాక్యుమెంట్లు**

అభ్యర్థులు తప్పనిసరిగా వీటిని తీసుకురావాలి:

1. వారి ఇ-ఆధార్ తాజా కాపీ (https://myaadhaar.uidai.gov.in/genricDownloadAadhaar/en నుండి డౌన్‌లోడ్ చేసుకోండి) లేదా తాజా ఫోటోగ్రాఫ్‌తో ఉండే ఎంఆధార్ / ఆధార్ PVC కార్డ్ లేదా ఆధార్ కార్డ్

2. పోర్టల్‌లో అడ్మిట్ కార్డ్ ప్రదర్శించబడుతుంది
   **గమనిక:** ఫోటోగ్రాఫ్‌లో వ్యత్యాసాలు ఉంటే లేదా అడ్మిట్ కార్డ్ అందుబాటులో లేకపోతే, అభ్యర్థులు అనర్హులుగా ప్రకటించబడతారు.

22.**మద్దతు**

"రిజిస్ట్రేషన్, అప్లికేషన్ ఫారమ్ సమర్పణ, పరీక్షా ఫీజు, పరీక్షా కేంద్రం/పరీక్ష స్లాట్ మరియు టెస్టింగ్ & సర్టిఫికేషన్ అప్లికేషన్"కి సంబంధించిన ఏవైనా ప్రశ్నల కోసం, అభ్యర్థులు క్రింది నంబరులో సంప్రదించవచ్చు:

**టెలిఫోన్ నంబర్ - 022-42706508**

**సమయం -**(సోమ-శని, 9:30 AM-6:00 PM)

**ఇమెయిల్ -** uidai_admin@nseit.com

**UIDAI మద్దతు (సర్టిఫికేషన్ తర్వాత)**

"సర్టిఫికెట్ ఇన్‌యాక్టివేషన్, పేరు/UID/ఆధార్ నంబర్ సరిపోలక పోవడం" లాంటి ఏవైనా సమస్యల కోసం, అభ్యర్థులు క్రింది నంబరులో సంప్రదించవచ్చు:

టోల్ ఫ్రీ: 080-23099400

**సమయం : 9:30 AM - 6:00 PM (సోమవారం -శనివారం)**

అభ్యర్థులు వారి ప్రశ్నలను techsupport@uidai.net.inకి కూడా పంపవచ్చు